# ఆర్‌కె ఇంజినీరింగ్ కళాశాలలో బాక్సింగ్ ఎంపికలు




క్రీడాకారులను ఎంపిక చేస్తున్న నిర్వాహకులు

**ఇబ్రహీంపట్నం, అక్టోబరు 29 (కెఎన్‌ఎన్):**మండలంలోని కేతనకొండ ఆర్‌కె ఇంజనీరింగ్ కలాశాలలో జెఎన్‌టీయూ కాకినాడ అంతర్ కలాశాలల బాక్సింగ్ ఎంపికలు శనివారం నిర్వహించారు. వివిధ జిల్లాల నుంచి 50 మంది క్రీడాకార్లు హాజరయ్యారు. ఈ ప్రారంభ కార్యక్రమంలో కలాశాల సె క్ర ట్రీ మధ్దులూరి మహేంద్రనాధ్ మాట్లాడుతూ గత ఏడేళ్లుగా జెఎన్‌టీయూ కాకినాడ అంతర్ కలాశాలల బాక్సింగ్ ఎంపికలు తమ ఆర్‌కె ఇంజనీరింగ్ కలాశాలలో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్నట్లు వివరించారు. ఒక బాక్సింగే గాకుండా ఇతర క్రీడల సెలక్షన్లు కూడా నిర్వహించే విధంగా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు వివరించారు. అంతే గాకుండా యూనివర్శిటీ తరుపున స్పోర్ట్సులో మంచి అభివృద్ధి జరిగే విధంగా విద్యార్థులకు కావాలిసిన మౌళిక సదుపాయాలు కూడా కల్పించనున్నట్లు తెలిపారు. జెన్‌టీయూసి స్పోర్ట్సు కౌన్సిల్ సభ్యుడు డాక్టర్ పీ రాజు, కలాశాల ప్రిన్సిపాల్ కె రామకృష్ణయ్య, ఏవో రంగయ్య, అబ్జర్వర్ బాలశౌరి, కలాశాల పీడీ రవికుమార్, ఎస్‌కె సాబాజ్‌లు పాల్గొన్నారు.

# హోరాహోరీగా బాక్సింగ్ పోటీలు




**కేతనకొండ ఆర్కే ఇంజినీరింగ్ కళాశాలలో బాక్సింగ్ పోటీలను ప్రారంభిస్తున్న కార్యదర్శి ఎం.మహేంద్రనాథ్**

ఇబ్రహీంపట్నం(మైలవరం): జేఎన్టీయూ అంతర్ కళాశాలల బాక్సింగ్ సెలక్షన్స్ పోటీలు కేతనకొండ ఆర్కే ఇంజినీరింగ్ కళాశాల ఆవరణలో శనివారం హోరాహోరీగా జరిగాయి. ఈ పోటీలను కళాశాల కార్యదర్శి మద్దులూరి మహేంద్రనాథ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గడిచిన ఏడేళ్లుగా జేఎన్టీయూ అంతర్‌కళాశాలల బాక్సింగ్ పోటీలు ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రిన్సిపాల్ డాక్టర్ కె.రామకృష్ణయ్య మాట్లాడుతూ త్వరలో జరగనున్న అంతర్‌యూనివర్సిటీల బాక్సింగ్ పోటీలకు అవసరమైన జేఎన్టీయూ జట్టును ఈ పోటీల్లో ఎంపిక చేస్తామన్నారు. అనంతరం వివిధ జిల్లాకు చెందిన 50మంది విద్యార్థులు బాక్సింగ్ పోటీల్లో హోరాహోరీగా తలపడ్డారు. ఈ కార్యక్రమంలో. స్పోర్ట్స్ కౌన్సిల్ సభ్యులు డాక్టర్ పి.రాజు, ఏట డాక్టర్ వి. కస్తూరిరంగయ్య, పీడీ రవికుమార్, క్రీడాకారులు పాల్గొన్నారు.

సాక్షి
Sun, 29 October 2017
epaper.sakshi.com//c/23296841




కేతనకొండలో బాక్సింగ్ పోటీలు ప్రారంభిస్తున్న డా. మహేంద్రనాథ్

# ఆర్.కె.ఇంజనీరింగ్ కళాశాలలో జె.ఎన్.టి.యు.కె.బాక్సింగ్ జట్టు ఎంపికలు

ఇబ్రహీంపట్నం అక్టోబరు **28** ప్రభాతవార్త

కేతనకొండలోని ఆర్.కె.ఇంజనీరింగ్ కళాశాలలో కాకినాడ జె.ఎన్.టి.యు ఆధ్వర్యంలో బాక్సింగ్ పోటీలను నిర్వహించారు.ఈ పోటీలలో నవంబరు నెలలో జరిగే అంతర విశ్వవిద్యాలయాల బాక్సింగ్ పోటీలలో పాలొగనేందుకు కాకినాడ జె.ఎన్.టి.యు తరఫున పాల్గొనే క్రీడాకారుల ఎంపి కకు ఈ పోటీలను నిర్వహించారు.పోటీలను కళాశాల డెరెక్టరు కార్యదర్శి డా.ఎం.మహేంద్రనాథ్ ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ జె.ఎస్.టి.యు తరఫున గత 7సంవత్స రాలుగా బాక్సింగ్ ఎంపిక పోటీలను తమ కళాశాలలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు.బాక్సింగ్ తో పాటు ఇతర ఎంపిక పోటీల నిర్వహణను కూడా చేపట్టి నట్లు తెలిపారు.కళాశాల విద్యార్థులు చదువుతోపాటు క్రీడలలో రాణించేందుకు కళాశాలలో అన్ని రకాల మౌతికసదుపాయాలు కల్పించి నట్లు తెలిపారు. జె.ఎస్.టి.యు.స్పోర్ట్సు కౌన్సిల్ ప్రతినిధి డా.పి.రాజు మాట్లాడుతూ విశ్వవిద్యాల యం తరఫున 7 సంవత్సరాలుగా క్రీడలలో ఎంపిక పోటీలు నిర్వహిస్తూ, క్రీడాకారులకు ఉచిత వసతి,భోజన సదుపాయాలు కల్పించటం ప్రశంసనీయమని అన్నారు.ఈకార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డా.కె.రామకృష్ణయ్య,ఎ.ఒ వి.కస్తూరి రంగయ్య,పరిశీలకులు బాలశౌరి, కళాశాలపి. డీ. రవికుమార్, ఎస్.కె.షలాజ్,మరియు విభాగాధిపతులు విద్యార్థులు పాల్గొన్నారు.ఈ ఎంపిక పోటీ లలో వివిద కళాశాలలకు చెందిన 50 మంది క్రీడాకారులు పాల్గొన్నారు.